# గమ్యాన్ని ఏర్పరచుకొనడం

"మాటలాడడానికి నేర్చుకొనడం కష్టం కాదు, అది ఈత నేర్చుకొనడంవంటిదే. నీవు లోనికి దూకి ఆడిస్తుండడమే"నని ఒక వ్యక్తి అన్నాడు. కొన్ని సార్లు నాయకులు తమ పనిని అలా చూస్తూ ఉంటారు: కేవలం "దూకి ఆడించుకొంటూ వెళ్లుతుంటే," వారి పని జరిగిపోతుందని వారనుకుంటారు. "తన గుర్రం మీదికి గుదించి ఎక్కి అన్ని దిశల స్వారి చేసినట్టు" చెప్పబడ్డ హాలివుడ్ కౌబాయ్‌లా వారు ఉండవచ్చు. నాయకులు అన్ని దిశలగుండా స్వారి చేయవచ్చు, మరియు వారు విరామం లేకుండ ఉన్న కారణాన, తమ పరిచర్యను నెరవేర్చుతున్నట్టు వారు ఆలోచింపవచ్చు. వారు అలా జరిగింపక పోవచ్చు. కార్యాచరణ దానికొరకే అయినప్పుడు అది నిష్ప్రయోజనం కావచ్చు. "దిక్సూచిలేని" కదలిక దేనిని సాధించలేదు.

సంఘ నాయకులకు అవసరమైన మేనేజ్‌మెంట్ స్కిల్సులో గమ్యాన్ని ఏర్పరచుకొనగల సామర్థ్యానికి మొదటి స్థానాన్ని యివ్వాలి. నాయకులకు గమ్యాలు ఉండాలి.[1] ముందుగా నిర్ణయించుకొన్న గమ్యాలను లేక లక్ష్యాలను సాధించాలని నాయకులు యితరులను డైరెక్ట్ చేసినట్టయితే, అప్పుడు నిర్వచనాన్ని బట్టి, నాయకత్వానికి కావలసింది గమ్యాన్ని ఏర్పరచడమే. పైగా, నాయకత్వంయొక్క విలువను కట్టడానికి గత లక్ష్యాలు అవసరమైయుంటాయి. వారు ఏమి సాధించడానికి నిరీక్షిస్తున్నారో నిర్వచింపక పోయినట్లయితే, నాయకత్వానికి విలువ కట్టేది ఎలా?

గమ్యాన్ని ఎర్పరచడంలో కావలసినదేమి? (జవాబుగా) పది సలహాలను మనం ఆలోచింపబోతాం.

## గమ్యాన్ని ప్రార్థనా పూర్వకంగా ఏర్పరచుకోవాలి

గమ్యాన్ని ఏర్పరచడం ప్రార్థనతో ప్రారంభం కావాలి. అనేక కారణాలను బట్టి సంఘ నాయకులు ప్రార్థించవలసి యుంటారు. మొదటిది, అటు నాయకులుగాని, యిటు సంఘం అంతాగాని దేవుని సహాయం లేకుండ ఆయనను ఆనందింపజేయగలిగితే దేనిని సాధించలేరు. "యెహోవా యిల్లు కట్టించనియెడల దాని కట్టువాని ప్రయాస వ్యర్థమే"యని కీర్తన లేఖికుడు అన్నాడు (కీర్తన. 127:1ఎ). రెండవది, జ్ఞానం దేవుని యొద్దనుండి వస్తుంది. "మీలో ఎవనికైనను

జ్ఞానము కొదువుగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగా దయచేయువాడు" (యాకోబు 1:5). మూడవది, దేవుడు అటు కోత పనివారిని పంపుతాడు (మత్తయి 9:37, 38) యిటు వృద్ధి కలుగజేస్తాడు (1 కొరింథీ. 3:6). నాల్గవది, దేవుడు ప్రార్థనలకు జవాబిస్తారు (1 యోహాను 5:14, 15).

## లక్ష్యాలు సంఘం యొక్క పనికి తగినట్టివై యుండాలి

సంఘం యొక్క పని నశించినవారిని రక్షణలోనికి నడపడం (సువార్త ప్రకటన), రక్షింపబడినవారిని రక్షింపబడిన స్థితిలో నిలపడం (క్షేమాభివృద్ధి), సత్క్రియలు జరిగించడం (ధర్మం చేయడం) మరియు దేవునికి స్తుతియాగము చేయడంనైయుంది (ఆరాధన). స్థానిక సంఘం యొక్క ఈ పనిని సాధించడానికి గాను అది ఏ లక్ష్యాన్నైనా తన యెదుట ఉంచుకోవాలి.

## సహకార పూర్వకంగా లక్ష్యాన్ని పెట్టుకోవాలి

సహకార పూర్వకంగా గమ్యాలను తీర్మానించుకోవాలి. ప్రతిఒక్కరు - పెద్దలు, పరిచారకులు, సువార్తికులు, ఉపదేశకులు, సభ్యులు గమ్యాన్ని నిలబెట్టుకొనే పనిలో దిగాలి. అందరి సహకారంతో, పాలుపంపులతో పెట్టుకున్న, గురియొక్క విలువ విదితమే: లక్ష్యాలు సంఘాన్ని బలపరచకముందు, సంఘపు లక్ష్యాలు అటు "పెద్దలతో," "సువార్తికులతో" కాక, అవి "తమ లక్ష్యాలు" అన్నట్టే సభ్యులు ఆలోచింపవలసియుంటారు.

లక్ష్యాన్ని నిలుపుకొనే విధానాన్ని ప్రారంభించడంలో ఒక మంచి మార్గం - లక్ష్యాన్ని నిలుపుకొనే కూడికలో స్థానిక సంఘంలోని సభ్యులందరు పాల్గొనే నాయకులు వారికి అవకాశం కల్పించాలి. ఆ సమయంలో, వారి కలలు, నిరీక్షణలు, వగైరాలను "మానసిక తుఫాను కూడికలో" విమర్శింపబడతామనే బెదురులేకుండ జనులు తమ ఉద్దేశాలను పంచుకొంటారు.

అప్పుడు, లక్ష్యాన్ని నిలుపుకునే విధానం నిరీక్షణలు, కలలు అనేవాటినుండి నిజమైన ప్లాన్సుగా పురోగమించాలి. ప్రతి అంచలోను ఎంతమంది సభ్యులకు వీలుంటే అంత మందిని అందులోనికి దించవలసిన అవసరం ఉంటుంది.

## లక్ష్యాలు విద్యచే వెంబడింపబడాలి

స్థానిక సంఘ సభ్యులందరు చేరి - లక్ష్యాన్ని నిలుపుకొనడంలో పాలుపొందే వారందరు అంతకు ముందును, ఆ విధానం జరిగేటప్పుడును అసలు సంఘమంటే ఎమైయుందో తెలిసియుండాలి. ఆ విషయంలో సభ్యులు ఎంతవరకు విద్యావిహీనులై యుంటారో అంతవరకు, సంఘం యొక్క గమ్యం కేవలం నిలిచియుండడం. తన్నుతాను సంతోషపరచుకొనడం లేక ఆరాధనకు కూడడమేనని వారు సలహాయివ్వవచ్చు. అవి సంఘం యొక్క ప్రధాన లక్ష్యాలు కాకుండ చేయడానికిగాను ఉపదేశం సహాయపడుతుంది. (విద్య అనేది లౌకిక సంబంధమైనది కాదు).

## లక్ష్యాలు చట్టబద్ధమైనవిగా ఉండాలి

క్రైస్తవ్యం యొక్క స్వభావాన్ని, ప్రమాణాలను ప్రతిబింభింపజేసేవిగా నిలుపుకునే లక్ష్యాలు ఉండాలి. సత్యంతో నిమిత్తం లేకుండగనే "ఏ విధం చేతనైనా" ఎదుగుదలయే లక్ష్యంగా స్థానిక సంఘం నిలుపుకుందంటే, అది క్రమబద్ధం కానిదై యుంటుంది. ఆత్మ సంబంధమైన ఎదుగుదల లేకుండ సంఖ్యలో పెదగాలనుకొనడం కూడా చట్టబద్ధం కాదు.

సంఘానికి చట్టబద్ధంగా ఉండవలసిన కొన్ని లక్ష్యాలేవి? సాధారణమైన, దీర్ఘకాల చట్టబద్ధమైన లక్ష్యాలు ఈ క్రింద యివ్వబడ్డాయి:

1. బహిరంగముగాను, యింటింటను ఎక్కువ ఫలభరితమైన విధానంలో సమాజ మంతటికిని నమ్మకంగా దేవుని వాక్యాన్ని ప్రకటించడం.
2. అందరికిని ఆత్మసంబంధమైన ఎదుగుదలకును, వ్యక్తిగతమైన సంపూర్ణతకు కావలసిన అవకాశాలు లభించేలా ప్రేమతో లక్ష్యపెట్టే క్రైస్తవ సహవాసంగా తయారవ్వడం.
3. దేవుని ఆనందింపజేస్తూ, క్రైస్తవులకు క్షేమాభివృద్ధి కలిగించేలా శరీరంగా ఏకమై ఆరాధించుకొనే అవకాశాలను కలిగించుట.
4. ప్రతి సభ్యుని యొక్క ఆత్మసంబంధమైన క్షేమమును పెంపారజేయుట.
5. సభ్యులకును, కానివారికిని మేలుకలుగునట్లు ధర్మకార్యముల ద్వారా క్రీస్తు ప్రభువు యొక్క ప్రేమా తత్వాన్ని ప్రదర్శించడం.
6. ఇతర స్థలాలలో సువార్త ప్రకటించుట, మిషనెరీ పనిని బలపరచడం.
7. పై లక్ష్యాలను సాధించడానికిగాను కార్యాలను ప్రారంభించడం.

ప్రార్థన చేసిన పిమ్మట సంప్రదింపులు జరిగించి, చట్టబద్ధమైన లక్ష్యాల జాబితాను ప్రతి స్థానిక సంఘము రాజీ చేసికోవలసి యుంటుంది.

## స్థానిక సంఘానికి లక్ష్యాలు నిర్దిష్టమైనవిగా ఉండాలి

సంఘ లక్ష్యాలను నిలుపుకొనడానికి గాను సమాజం యొక్క స్వభావం, సంఘ సభ్యులకున్న తలాంతులు, మూలాధారాలు, వ్యక్తిగతమైన పరిస్థితులు అనే వాటితో చేర్చి, లెక్కించుకోవలసి యుంటుంది. తాము చుట్టబడియున్న పరిస్థితులను బట్టి, సంఘ సభ్యులు వ్యక్తిగతంగా చేయగలిగిన దాన్ని బట్టి సంఘం పరిమితిగా ఉండవచ్చు. ఉదాహరణకు, జనాభా తగ్గుతున్న గ్రామంలో ముసలివారితో కూడిన స్థానిక సంఘానికిని, పట్టణంలో ఎదుగుతున్న అంచులయందు యౌవనస్థులతో కూడియుండి ఎదిగే అవకాశాలు కలిగియున్న స్థానిక సంఘానికిని లక్ష్యాలలో వ్యత్యాసముంది.

## లక్ష్యాలను నాల్గు విధాలుగా చూడాలి

నాల్గురకాలైన లక్ష్యాలను (విభాగించాలి) వేరుచేయాలి:

మొదటిది, సంఘంయొక్క అంత్యమ గమ్యం (అది వ్యత్యాసమైన పదాల్లో పెట్టినా) రక్షణ – మనకు యితరులకు రక్షణ. సంఘంలో మనం ఏది జరిగించినా, ఈ అంత్యమ

గమ్యం వైపుకు మనలను నడిపించాలి.

రెండవది, దీర్ఘకాలపు లక్ష్యాలున్నాయి. ఎక్కువమంది జనులు రక్షింపబడేలా రాబోయే సంవత్సరాలలో, సంఘం ఎలా అభివృద్ధిచెందాలి? అయిదు, పది, పదిహేను సంవత్సరాల తరువాత సంఘం ఎలాగుండబోతుందో నాయకులు ఆలోచించాలి. నేడు పెట్టుకునే ఆ లక్ష్యాలే, ఈ దీర్ఘకాల లక్ష్యాలను సాధించడానికి నడిపించాలి.

దీర్ఘకాలపు, చివరి గమ్యాలను చేరడానికిగాను, నేటి స్థానిక సంఘం యొక్క లక్ష్యాలు నిలబడాలి. అంటే యిప్పటి కాలపు లక్ష్యాల్లో దీర్ఘకాలపు లక్ష్యాలు చేర్చబడాలి, ఇది మూడవ రకమైన అల్పకాలపు లక్ష్యాలకు పిలుపు నిస్తుంది. దీర్ఘకాలపు లక్ష్యసాధనలో, స్థానిక సంఘం వచ్చే ఆరు నెలలలో, ఒక సంవత్సరంలో, లేక రెండు సంవత్సరాలలో ఏమి సాధించాలి. ఎక్కువమంది జనులు రక్షింపబడేలా సహాయపడడానికిగాను నేటినుండి అయిదు సంవత్సరాలలోగా క్రొత్త బిల్డింగ్ పూర్తికావాలని ఒక స్థానిక సంఘం నిర్ణయించు కొన్నదను కుందాం. అది దీర్ఘకాలపు లక్ష్యం కావచ్చు. ఆ దీర్ఘకాల లక్ష్యాన్ని సాధించడానికి గాను, దగ్గర భవిష్యత్తులో, వారు ఏమి చేయవలసివస్తుంది? ఫలాన ఆదివారాన వచ్చే సంవత్సరంలోపు ప్రత్యేకమైన కానుకలు తీయడం అనేది వారి తక్కువ కాలపు లక్ష్యాల్లో ఒకటైయుండవచ్చు.

నాల్గవది, యాక్షన్ గోల్సు లేక అవకాశాలు కలిగించే లక్ష్యాలు అవసరం. తక్కువ కాలపు (లక్ష్యాలను) గమ్యాలను చేరేది ఎలా? నిర్ణీతమైన కాల వ్యవధిలో కన్పించగల లక్ష్యాలను సాధించేది ఎలా? “యాక్షన్ గోల్స్” అనేవి అల్పకాల లక్ష్యాలను సాధించడానికి అవసరమైన ప్లాన్సుకు, ప్రోగ్రాములకు సంబంధించింది. పైన ప్రస్తావించినదానికి ఉదాహరణగా, ఒక స్థానిక సంఘం ఈ క్రింద చూపినవాటిని యాక్షన్ గోల్సుగా నిలుపుకోవచ్చు:

1. ఆ ప్రయాసకు సంబంధించి కానుకలు పోగుచేయకముందు మూడు ప్రార్థనా కూడికలను ఏర్పాటు చేయి.
2. కానుకలు తీయకముందు గృహనిర్వాహకత్వాన్ని గూర్చి నాల్గునుండి ఆరు వారాలవరకు ఉపదేశం చేస్తూనే ఉండు.
3. కానుకలు తీయకముందు కానుకల సమర్పణ మీద సంఘ బులెటన్‌లో ఎనిమిది వ్యాసాలు ప్రచురించు.
4. చివరి రెండు నెలలు తీయబోయే ప్రత్యేకమైన కానుకల గూర్చి ప్రతి ఆదివారం ప్రకటన చేస్తూ ఉండు.
5. సభ్యులందరి సపోర్టు లభించే కూడికల పరంపరను ఏర్పాటుచేయి.
6. వారి సపోర్టుకొరకు సంఘ నాయకుల్లో ఒకరు సంఘ సభ్యులలో ప్రతి ఒక్కరిని అడిగేలా ఏర్పాటు జరిగించు.

తక్కువ కాలపు లక్ష్యాలను స్థానిక సంఘం సాధించినట్లయితే, దేవుని సహాయంతో, దీర్ఘకాలపు లక్ష్యాలను సాధించవచ్చుననే విశ్వాసంతో ఈ లక్ష్యాలను ఏర్పరచుకోవాలి, ఇవి కడకు అనేక జనుల యొక్క రక్షణకు నడిపిస్తాయి.

## లక్ష్యాలు నిజమైనవన్నట్టు రుజువు చేయబడాలి

సాధ్యమైనంతవరకు, తక్కువ కాలపు లక్ష్యాలు మరియు యాక్షన్ లేదా అవకాశాలు కల్గించే లక్ష్యాలు గమనించగల పరిస్థితులల్లో ఉంచాలి. నిర్దిష్టమైన కాల పరిమితిలో వాటిని చేరేలా, ఉదాహరణకు, "క్రీస్తు కొరకు సంబంధాలు పెట్టుకుంటాం" అని సంఘపు లక్ష్యం ఉండకూడదు. అయితే, "మా ఆరాధనా కార్యక్రమానికి హాజరయ్యే ప్రతివానిని దర్శించుతూ, సమాజానికి క్రొత్తగా వచ్చిన వారితో భోజనం చేస్తూ, సమాజంలోని ప్రతియింటికి సువార్త సాహిత్యాన్ని అందించుతూ, క్రీస్తు కొరకు మనుష్యులతో సంబంధం పెట్టుకుంటాం అని ఉండాలి." ఈ కార్యక్రమాలు సంఘ సభ్యులు జరిగిస్తున్నారో లేదో నాయకులు తెలిసికోవచ్చు. వారు తమ లక్ష్యాన్ని సాధించారో లేదో ఎరుగవచ్చు. "మా లక్ష్యం అభివృద్ధిచెందడం," లేక "మా లక్ష్యం ఎక్కువగా క్రీస్తువలె ఉండడం," లేక "మా గురి మేలు చేయడం" అని కేవలం చెప్పుకొనడం పతనాన్ని ఆహ్వానించి, నిరాశ చెందడమే ఔతుంది.

## లక్ష్యాలు అదుపులో ఉంచబడేలా ఉండాలి

తక్కువ కాలపు లక్ష్యాలు మరియు యాక్షన్ లేక అవకాశాలు కలిగించే లక్ష్యాలు అదుపులో ఉంచబడేలా ఉండాలి. అంటే, వారి అదుపులో లేనివి కాదు, సంఘం అదుపులో ఉంచుకోగల లక్ష్యాలను నాయకులు ఉంచాలి. ఉదాహరణకు, గమ్యాన్ని చేరే సదుపాయాన్ని వారు అందులో చేర్చలేని పక్షంలో, ఒక సంవత్సరంలో స్థానిక సంఘం ఇరవై బాప్తిస్మాలు చేయాలనే లక్ష్యం ఉంచకూడదు. లక్ష్య సాధనకు ప్లాన్ లేకుంటే, అది త్వరలో మరువబడుతుంది. మరో సమస్య ఉంది: వారు ఇరవై బాప్తిస్మాలు చేస్తారా లేదా అనేదాన్ని స్థానిక సంఘం నేరుగా అదుపులో ఉంచుకోలేదు. సంఘం యొక్క అభివృద్ధి సంపూర్ణంగా సభ్యులమీదనే ఆధారపడియుండదు; తాము ఉపదేశించే జనులు దాన్ని అంగీకరించే దానిమీదను (మత్తయి 13:1–23) మరియు వృద్ధికలుగజేయు దేవుని మీదను ఆధారపడి యుంటుంది (1 కొరింథీ. 3:6).

"స్వాధీనంలో ఉంచకోగల" విషయంతో చేర్చి స్థానిక సంఘం తన లక్ష్యాలను ఎలా నిలుపుకొంటూపోతుంది? నాల్గు అంచల్లో ఒక ఉదాహరణ ఉంది. అది స్థానిక సంఘంతో చేర్చబడే లక్ష్యంతో కూడివుంది.

మొదటిది, స్థానిక సంఘం లక్ష్యాలను నిలుపుకోవాలి. వచ్చే సవంత్సరానికి వారితో యిరవై చేర్పులు కావాలని వారు కోరుతున్నారు. ఆ లక్ష్యాన్ని సాధించడానికి గాను వారు ఈ క్రింద చెప్పబడిన యాక్షన్ ప్లానును అనుసరించబోతారు:

1. పర్సనల్ వర్క్ మీద పన్నెండు ప్రసంగాలను చేయి.
2. సభ్యుల కొరకు వ్యక్తిగత సువార్త సేవ అనే వర్కుషాప్ ఏర్పాటు చేయి.
3. ప్రతి సభ్యుడు విజిటర్సును తెచ్చేలాచేసి, వచ్చిన ప్రతి విజిటర్‌ను ఆహ్వానించు.
4. ప్రతి విజిటర్‌ను దర్శించు.
5. లోబడేలా ఉన్న వ్యక్తుల జాబితాను తయారు చేసి, ఆ సంవత్సరంలో ఆ జాబితాలో ఉన్న వ్యక్తిని ఉత్తరం మూలంగా సంధించు.
6. మనతో ఆరాధన చేయడానికి ఆహ్వానించేలా, సమాజంలోని వారి యిండ్లన్నిటిని

దర్శించదానికి ఒక (క్యాంపెయిన్) మీటింగు వేయి.

7. ఆ క్యాంపెయిన్ మంచిగా ఏర్పాటు చేసిన సువార్త కూడికతో ముగించు.
8. సమాజంలో ప్రతి క్రొత్త కుటుంబాన్ని కలిసికో.
9. సమాజంలో నమ్మకంగా ఉండని ప్రతి క్రైస్తవుని సంధించు.

*రెండవది, సభ్యులు లక్ష్యాలను వెంటాడుతూ ఉండాలి.* యాక్షన్ను ఆధారం చేసికొనిగాని, లేక అవకాశం కలిగించే లక్ష్యాలను ఆధారం చేసికొనిగాని వారు పని చేయాలి. అంటే, ప్లాన్ చేసినవాటిని వారు యిప్పుడు కార్యరూపంలో పెట్టవలసియుంటారు.

*మూడవది, నాయకులు ఫలితాలను విలువ కట్టుతూ ఉండాలి.* “మన గమ్యాలను మనం చేరుకున్నామా? సంఘానికి చేర్పులు జరిగాయా?” అని అడగడంతో లెక్క చూచుకోవాలి. “అలాగైతే, మంచిది” దేవుని సహాయంతో ప్లాన్ చేశాం, “ప్లానుని పనిలో పెట్టాం” అంటూ వారు దాన్ని ముగించవచ్చు.

స్థానిక సంఘానికి చేర్పులు జరుగకపోతే, “ఎందుకు జరుగలేదు?” అని నాయకులు అడగాలి. “ఏమిచేయాలని ప్లాన్ చేశామో, దాన్ని జరిగించామా? మన యాక్షన్ను మనం నెరవేర్చామా?” అని ప్రశ్నలు దాన్ని వెంటాడాలి. ఒక వేళ్ల వారు దాన్ని జరిగించనట్లయితే, ఇతరులను మార్చడంలో కావలసిన పనియొక్క మొత్తాన్ని తప్పు లెక్క వేశారని తేలిపోతుంది. అప్పుడు వారు యింకా అధికంగా చేయవలసివస్తుంది దానికి వేరైనది చేయాలి సంఖ్యలో పెదగడానికి. యాక్షన్ లక్ష్యాలను ఒకవేళ వారు సాధించలేకపోతే మన స్థానిక సంఘపు సైజు, దాని నిర్మాణపు తీరును బట్టి “మన లక్ష్యాలు సాధించలేనివా? ఒకవేళ సభ్యుల వద్దనుండి మనం ఎక్కువ ఎదురు చూచాం” అని వారు చెప్పాలి. సాధించగల లక్ష్యాలనైనా వారు పెట్టాలి, లేక యితరులు చేయగలిగినది చేయునట్లు వారికి బుద్ధిపుట్టేలా చూడాలి.

*నాల్గవది, వారు క్రొత్త లక్ష్యాలను పెట్టాలి.* స్థానిక సంఘం యొక్క ఒక సంవత్సరపు అనుభవం, మరు సంవత్సరపు లక్ష్యాలను పెట్టుకునేలా నడిపించాలి. ఎలక్ట్రికల్ బల్బుకు విజయవంతంగా ఉపయోగించేలా ఒక దాన్ని కనుగొనక మనుపు Edison ఆయా పదార్థాలతో వెయ్యి ఎక్స్‌పెరిమెంట్సు చేశాడట. తన గత వెయ్యి అపజయాలను గూర్చి తాను చింతిస్తున్నాడా అని అడిగినప్పుడు, వాటిని “నేను అపజయలుగా ఎంచడం లేదని” అతడు బదులిచ్చాడట. ప్రతి ఒక్కటి విజయమే. ఎందుకంటే ప్రతిదానిలో అది చేసే మార్గం కాదని అతడు కనుగొన్నాడట. అదుపులో ఉండే లక్ష్యాలను మన ఎదుట నిలుపుకొని, అవి నేర్పించే పాఠాలేవో శ్రద్ధగా నేర్చుకో గలిగినట్టయితే, ఏ ప్రయత్నమైనా అపజయమని మనం తలంచనవసర ముండదు. కేవలం సంఘం యొక్క పనిచేయకూడని మరొక మార్గాన్ని మనం నేర్చు కున్నామన్న మాటే.

## లక్ష్యాలు దేవుని శక్తిని ఆధారం చేసికోవాలి

దేవుని శక్తి పోయబడిన స్థానిక సంఘ లక్ష్యాలు మేలైనవాటిని ఎదురు చూడడంతోను బలంతోను ఉండాలి. “మనలో కార్యసాధకమగు తన శక్తి చొప్పున మనము అడుగు వాటన్నిటికంటెను ఊహించువాటన్నిటికంటెను ఆయన అత్యధికముగా చేయగలడు”

(ఎఫెసీ. 3:20). ఒకే లక్ష్యం మీద దృష్టినిలిపి, దాన్ని సాధించడంలో తమ మానవ శక్తిని వ్యయపరచుకునే అనేకమంది జనులు, సాధ్యమౌతుందని వారనుకునే దానికంటే ఎక్కువను సాధించలేరు. దేవుడు మన పక్షంగా ఉండడంవలన మనం యింకా ఎంత అధికంగా సాధించగలము?

## ముగింపు

దేవుని నాయకులు ఎల్లప్పుడు ఏకాగ్రతకలవారై, లక్ష్యంగల ప్రజలైయున్నారు. నెహెమ్యాకు ఒకే లక్ష్యముంది: అతని లక్ష్యం యెరూషలేము యొక్క గోడలను తిరిగి నిర్మించడం (నెహెమ్యా 2:5, 17). అతడు ప్రార్థించి, సహాయం కోరాడు, పరిస్థితిని విభాగించి చూచాడు, జనులను ప్రేరేపించాడు, సైన్యాన్ని నడిపించాడు, పనిని ఆర్గనైజ్ చేశాడు, సమస్యలను ఎదుర్కొన్నాడు, లక్ష్యాన్ని సాధించాడు (నెహెమ్యా 4:6; 6:15). పౌలు ఏక దృష్టికలవాడైయున్నాడు; "... నేనిదివరకే పట్టుకొనియున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను; వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికై వేగిరపడుచు ..." అని అతడన్నాడు (ఫిలిప్పీ. 3:13, 14). ప్రభువైన యేసు నాయకుడుగా, ఏక ఉద్దేశాన్ని కనుపరచారు! "నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటకే పరలోకమునుండి దిగి వచ్చితిని" అని ఆయన అన్నారు (యోహాను 6:38). "నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను" (లూకా19:10). "అలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను" (మత్తయి 20:28). ఆయన తన జీవితమంతా ఆ గొప్ప ఉద్దేశపు దృష్టితోనే గడిపారు: నశించినవారిని త్యాగపూరితమైన మరణంద్వారా రక్షించుటచే తండ్రి చిత్తాన్ని జరిగించాడు. సిలువలోని తన విజయంలో ఆయన అపవాదిని ఓడించారు (హెబ్రీ. 2:14). ఎందుకంటే, ఏకాగ్రతతో ఆయన తన లక్ష్యసాధనను వెంటాడారు! లక్ష్యసాధనగల నాయకులను దేవుడు నేడు కూడా కోరుతున్నారు.

---

సూచన

[1]"గురి" లేక "ధేయ్యం" అనే పదాలను ఉపయోగించవచ్చు. పర్యాయ పదాల ఉపయోగం విలువైనదే గాని తేలికగా ఉండుటకు ఈ పాఠంలో "గమ్యం" అని ఉపయోగించడం జరిగింది.